


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 274

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad.

బుధవారం 30-04- 2025 ➤ పేజీలు : 8 ➤ వెల : రూ.2.00



నేడు 10వ తరగతి

## ఫలితాలు విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 29, : తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదలకు రంగం సిద్ధమైంది. ఒకటి రెండు రోజుల్లోనే రోజుల్లోనే రిజల్ట్స్‌ను విద్యాశాఖ ప్రకటించనున్నట్లు సమాచారం. విడుదల తేదీని ఖరారు చేయాలని కోరుతూ పరీక్షల విభాగం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది. అట రేవంత్ రెడ్డి ఆమోదం లభించగానే ఫలితాలను విడుదల చేస్తారు. త్వరలో అధికారికంగా ఫలితాల విడుదల తేదీ ఖరారు కానుంది. అనంతరం వెంటనే తెలంగాణ ట్రిపుల్‌ఐటీ నోటిఫికేషన్ 2025 విడుదల కానుంది. 10వ తరగతిలో మంచి మార్కులతో పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజల్ట్స్ చెక్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే.పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## గుజరాత్ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ బెయిల్

న్యూఢిల్లీ : కేంద్రం వేటుకి గురైన గుజరాత్ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌ను పొడిగించాలనుకోవడం లేదని, విచారణను వేగవంతం చేయాలని కోరుకుం టున్నామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ధర్మాసనం తరపున జస్టిస్




జాతి వ్యతిరేక శక్తులపై

## 'స్పైవేర్' తప్పు కాదు..

### పెగాసస్‌పై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగా సస్ వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణ లపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయ స్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీ య భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగిఉండటం తప్పు లేదని ఈ సందర్భంగా కోర్టు స్పష్టం చేసింది. అయితే ఆ స్పైవేర్‌ను ఎలా, ఎవరిపై వినియోగించారన్న దాని గురి ంచి ఆలోచించాల్సిన అవసరం ఉ ందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈసందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను తను ఉపయోగిస్తోందా.. లేదా..? అనే విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

2వ పేజీలో...




మిస్ వరల్డ్ పోటీలపై..

2వ పేజీలో...

## సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హెూటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన



పహల్గామ్ ఉగ్రదాడిపై

## ప్రధానికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పిం చేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

2వ పేజీలో...

- షహిమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
- లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర
- మిర్ని దాడులు జరగకుండా అప్రమత్తం అయిన సైన్యం

న్యూఢిల్లీ,ఏప్రిల్29 : పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు.



2వ పేజీలో...

నలుగురు ముష్కరుల్లో ఒకడి


## గుర్తింపు



రాజ్యసభకు పాకా

## నామినేషన్ దాఖలు

చంద్రబాబుతో బిజెపి నేతల మర్యాదపూర్వకభేటీ



## కెనడా సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన మార్క్ కార్నీకి ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ఢిల్లీ,: కెనడా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన మార్క్ కార్నీ , ఆయన లిబరల్ పార్టీ కి ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా నాలుగోసారి అధికా రం దక్కించుకున్న లిబరల్ పార్టీని అభినందించారు. కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో హయాంలో ఇరు దేశాల మధ్య క్షీణించిన దౌత్య సంబంధాలను మెరుగుపరు చుకోవాలనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నికైన మార్క్ కార్నీతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూ స్తున్నట్లు పేర్కొన్నారు. 'భారత్, కెనడా దేశాలు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్నాయి. చట్టబద్ధమైన పాలన పట్ల దృఢమైన నిబద్ధత కలిగి ఉన్నాయి. ప్రజలకు, ప్రజలకు మధ్య శక్తిమంతమైన సంబంధాలను కలిగి ఉన్నాయి. మీతో కలిసి ఇరు దేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, మన ప్రజల కోసం అపారమైన అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు ఎదురుచూస్తున్నా'

- కెనడాలో భారతీయ విద్యార్థిని వంశిక అనుమానాస్పద మృతి
- 4 రోజుల క్రితం తన నివాసం నుంచి బయటకు వెళ్లి.. బీచ్‌లో శవమై కనిపించిన వైనం
- ఆమె మృతిని ధ్రువీకరించిన

ఒట్టావా: కెనడాలో భారతీయ విద్యార్థిని వంశిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. నాలుగు రోజుల క్రితం తన నివాసం నుంచి బయటకు వెళ్లిన ఆమె బీచ్‌లో శవమై కనిపించింది. ఆమె మృతిని ఒట్టావాలోని భారత హైకమిషన్ ధ్రువీకరించింది. ఈ మేరకు భారత హైకమిషన్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు చేసింది. "ఒట్టావాలో భారత్‌కు చెందిన వంశిక అనే విద్యార్థిని మరణించిన వార్త మాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఆమె మృతికి గత కారణాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.



2వ పేజీలో...

కెనడాలో భారతీయ విద్యార్థిని

## అనుమానాస్పద మృతి



డీజీపీ రేసులో

## ఆ ఏడుగురు..

### యూపీఎస్సీకి జాబితా పంపిన సర్కార్

హైదరాబాద్,: పోలీస్ డిపార్ట్‌మెం ట్‌లో అత్యున్నత పదవి అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పదవిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతోన్న డా.జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ చేయబోతున్నా రు. ఈ క్రమంలో ఆ స్థానంలో ఎవరిని కొత్త డీజీపీగా నియమించాలనే అంశంపై సర్కార్ ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది. ఈ మేర కు పలువురు సీనియర్ అధికారుల జాబితా రూపొందించి ఇవాళ యూ పీఎస్సీకి పంపింది. అయితే, అధికారు ల అర్హతలు, ట్రాక్ రికార్డ్, సర్వీస్ రికా ర్డ్ ఆధారంగా ముగ్గురు సీనియర్ ఐప ఎస్ అధికారుల పేర్లను సూచిస్తూ..

2వ పేజీలో...

# నేడు 10వ తరగతి ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి...**



అంతే కాకుండా ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థి దశలో 10వ తరగతి పరీక్షలు భవిష్యత్తుకు ఎంత కీలకమైనవో మనందరికీ తెలిసిందే. కెరీర్‌కు పునాదులు వేసుకునే క్రమంలో పదో తరగతి అనేది ఎంతో కీలకమైంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు టెన్త్ పబ్లిక్ పరీక్షలంటే ఎంతో శ్రద్ధ చూపెడతారు.ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఎప్పుడూ ఉత్కంఠ ఉంటూనే ఉంటుంది. ఈక్రమంలో తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫలితాలు విడుదల తర్వాత ఇంటర్మీడియట్, ట్రిపుల్ ఐటీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్ణయం తీసుకుంటారు.తెలంగాణలో మార్చి 21వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు టీఎస్ ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు రాసినట్లు సమాచారం. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు మూ?ల్యాంకనం నిర్వహించి ఆ ప్రక్రియను సైతం విజయవంతంగా ముగించింది. 10బిత్ర పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించింది. అనంతరం మరోసారి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీచెక్ చేసి ఫలితాలు కంప్యూటరీకరణ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. అయితే.. ప్రభుత్వ అనుమతి రాగానే టీఎస్ ఎస్ఎస్‌సీ ఫలితాలు విడుదల చేయనున్నట్లు సమాచారం.

# కెనడాలో భారతీయ విద్యార్థిని అనుమానాస్పద మృతి



సాధ్యమైనంత సహాయం అందించడానికి మేము మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక భారతీయ సమాజ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని ఒట్టావాలోని భారత హైకమిషన్ పేర్కొంది. పంజాబ్‌లోని దేరా బస్సీకి చెందిన వంశిక డిప్లొమా కోర్సు కోసం రెండున్నర సంవత్సరాల క్రితం ఒట్టావాకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఒట్టావాలోని హిందూ కమ్యూనిటీ ఒట్టావా పోలీసులకు రాసిన లేఖ ప్రకారం... వంశిక ఏప్రిల్ 25న తన నివాసం నుంచి బయటకు వెళ్లింది. ఆ తర్వాత నుంచి కనిపించకుండా పోయిందని తెలుస్తోంది. వంశిక ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ కావడం కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేసింది. ఈ క్రమంలో ఆమె ఒక ముఖ్యమైన పరీక్షకు కూడా హాజరు కాలేదు. "వంశిక శుక్రవారం (ఏప్రిల్ 25) సాయంత్రం 8-9 గంటల ప్రాంతంలో 7 మెజెస్టిక్ డ్రైవ్‌లోని తన నివాసం నుంచి అద్దె గది కోసం బయటకు వెళ్లింది. ఆ తర్వాత కనిపించకుండా పోయింది. ఆ రాత్రి దాదాపు 11:40 గంటలకు ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఆ మరుసటి రోజు ఆమె ఒక ముఖ్యమైన పరీక్ష ఉన్నా దానికి హాజరు కాలేదు. ఆమెను ఫోన్ ద్వారా సంప్రదించడానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంత ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ఆమె ఆచూకీ గురించి ఎటువంటి సమాచారం లేదు" అని అక్కడి హిందూ కమ్యూనిటీ తన లేఖలో పేర్కొంది. ఈ మేరకు ఒట్టావా పోలీస్ సర్వీస్‌ను ఆమె ఆచూకీ తెలుసుకోవాలని కోరుతూ, కమ్యూనిటీ వారు ఫిర్యాదు చేశారు. "మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాం. నిజం చెప్పాలంటే చాలా భయపడుతున్నాం. ఒట్టావాలోని హిందూ సమాజం తీవ్ర ఆందోళనలో ఉంది. ఆ ఆందోళన ప్రతి గంట గడిచేకొద్దీ పెరుగుతూనే ఉంది. వంశిక ఆచూకీ కోసం మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నాం. ఆమె అదృశ్యంపై వేగవంతంగా దర్యాప్తు చేయాలని ఒట్టావా పోలీస్ సర్వీస్‌ను మేము కోరుతున్నాం అని హిందూ సంఘం తెలిపింది. కాగా, మీడియా నివేదికల ప్రకారం వంశిక మృతదేహం ఒట్టావా బీచ్‌లో దొరికింది.

# జాతి వ్యతిరేక శక్తులపై 'స్పైవేర్' తప్పు కాదు..

**మొదటిపేజీ తరువాయి...**

ఈ ఆరోపణలపై సాంకేతిక నిపుణుల బృందం దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకు ఆ నివేదిక ఊసే లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆ నివేదికను వెంటనే బయటపెట్టాలని కోరారు. దాంతో ధర్మాసనం స్పందిస్తూ.. 'దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే తప్పేముంది. అయితే దాన్ని ఎవరిపైన వినియోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా దేశ వ్యతిరేక శక్తులపై దాన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. కానీ జాతి వ్యతిరేక శక్తులకు, ఉగ్రవాదులకు గోప్యత హక్కు ఉండదు. సామాన్య పౌరుల గోప్యతకు మాత్రం మేం తప్పకుండా రక్షణ కల్పిస్తాం' అని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతం దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసని, మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. 'దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే వారికి సమాచారం అందిస్తాం. అంతేతప్ప వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదు' అని ధర్మాసనం పేర్కొంది.ఏమిటీ పెగాసస్ వ్యవహారం..?: ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు ఎన్ఎస్ఓ విక్రయిస్తుంటుంది. అయితే ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్‌లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వారిలో రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు తెలిపింది. ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ నివేదికను రూపొందించింది.

# నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

**మొదటిపేజీ తరువాయి...**

దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**మొదటిపేజీ తరువాయి...**

**హైదరాబాద్, ఏప్రిల్ 29,** : ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రధాని మోడీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

అమరావతి,ఏప్రిల్29 :ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న వేళ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన ఏపీ రాజధాని అమరావతి పనులకు భారత ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు .. మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది.. మంత్రులు, అధికారులతో కమిటీలు వేసి.. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రతీరోజూ.. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తూ ఆరా తీస్తున్నారు.. ఇక, ప్రధాని పర్యటనకు మూడు రోజుల ముందే ఎస్పీజీ రంగంలోకి దిగింది.. అమరావతి చేరుకున్న ప్రధాని మోడీ భద్రతా దళం.. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలించి.. మోడీ టూర్ సాగే రూట్లలో ప్రయాణిస్తూ.. ప్రత్యేకంగా పరిశీలించింది.. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం, సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది.. భద్రతా ఏర్పాట్లను ఎస్పజకి స్థానిక అధికారులు వివరించారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ఖరారు అయ్యింది.. ప్రధాని మోడీ టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి అందింది.. రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంతో పాటు- పలు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన



చేయనున్న విషయం విదితమే కాగా.. మే 2వ తేదీన తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 2.50 గంటలకు మోడీ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు .. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి చేరుకోనున్నారు. ఏపీ సచివాలయం ఎదురుగా ఉన్న హెలిప్యాడ్ నుంచి 3.30 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు.. ఇక, అప్పటి నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాబోతున్నారు.. మొత్తంగా ప్రధాని మోడీ అమరావతి పర్యటన గంట 15 నిమిషాల పాటు- సాగనుంది.. ఆ తర్వాత హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 5.20 గంటలకు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

# గుజరాత్ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ బెయిల్ తిరస్కరణ

**మొదటిపేజీ తరువాయి...**

2019లో జామ్‌నగర్ సెషన్స్ కోర్టు తనను దోషిగా నిర్ధారించడంతో పాటు జీవిత ఖైదు విధించడాన్ని ధృవీకరిస్తూ 2024 జనవరిలో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పుని సవాలు చేస్తూ సంజీవ్ భట్ దాఖ లు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ తీర్పు వెల్లడించింది. ఐదేళ్లకు పైగా సుదీర్ఘ జైలు శిక్ష మరియు ఆరోపించిన కస్టడీ వేధింపుల కేసులో భట్‌కు సంబంధం ఉన్నట్లు ప్రత్యక్ష వైద్య ఆధారాలు లేవంటూ పిటినర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్ కమత్‌లతో పాటు న్యాయవాదులు రాజేష్ జి.ఇనాందార్, శశ్వత్ ఆనంద్‌లు కోర్టుకు తెలిపారు. శిక్ష సమంజసంగా లేదని కౌన్సిల్ వాదించింది. బాధితుడు ప్రభుదాస్ మాధవ్‌జీ వైష్ణాని బెయిల్‌పై విడుదలయ్యారని, విడుదల సమయంలో కస్టడీలో వేధింపులకు గురైనట్లు వెల్లడించలేదని సిబల్ కోర్టుకు తెలిపారు. ముందునుండి ఉన్న వైద్య పరిస్థితుల కారణంగా అతను మరణించాడని, పోలీసుల వేధింపులతో కాదని కోర్టుకు నివేదిక సమర్పించారు. గుజరాత్ రాష్ట్రం తరపున హాజరైన చసీనియర్ న్యాయవాదులు మణీందర్ సింగ్, స్వాతి గిల్దియాల్‌లు ఈ పిటిషన్‌ను వ్యతిరేకించారు. 1990 నవంబర్‌లో భట్ జామ్‌నగర్ ఎఎస్‌పిగా ఉన్న సమయంలో నిర్వహించిన భారత్ బంద్ సందర్భంగా అదుపులోకి తీసుకున్న 133 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరైన వైష్ణాని బెయిల్‌పై విడుదలైన పది రోజుల తర్వాత మరణించారు. అయితే కస్టడీలో వైష్ణానిని హింసించారన్న ఆరోపణలతో సంజీవ్ భట్‌పై అక్రమంగా కేసు నమోదైంది. దీర్ఘకాలంగా ఉన్న స్టే ఎత్తివేసిన తర్వాత 2011లో విచారణ ప్రారంభించి, 2019లో భట్ మరియు మరో పోలీస్ అధికారికి హత్య సహా పలు నేరాలపై జీవిత ఖైదు విధించారు. అయితే 2002 గుజరాత్ అల్లర్లలో అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ పాత్రపై 2011లో సంజీవ్ భట్ సుప్రీంకోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేశారు. దీంతో 2011లో ఆయన ఐపిఎస్ పదవి నుండి సస్పెండ్‌కు గురయ్యారు. అనధికారికంగా విధులకు గైర్హాజరుకావడం మరియు ఇతర ఆరోపణలపై 2015 ఆగస్టులో కేంద్ర హోం శాఖ సంజీవ్ భట్‌పై కేసు నమోదు చేసింది.

# పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధానికి రాహుల్ లేఖ

**మొదటిపేజీ తరువాయి...**

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు.

# మార్క్ కార్నీకి ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి...**

అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. కాగా జస్టిన్ ట్రూడో కెనడా ప్రధానిగా ఉన్న సమయంలో భారత్, కెనడా బంధాలు తీవ్రంగా క్షీణించాయి. ట్రూడో ఖలిస్తానీ ఉగ్రవాదులుకు, ఖలిస్తానీ మద్దతుదారు లకు గట్టి మద్దతుదారుగా ఉన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య ఘర్షణ మొదలైంది. ప్రధాని హోదాలో ఉన్న ట్రూడో.. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. అయితే భారత్ వీటిని అసంబద్ధ, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా కొట్టిపారేసింది. ఉగ్రవాదులకు, గ్యాంగ్ స్టర్లకు కెనడా స్వర్గధామంగా మారిందని భారత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. పలుమార్లు కెనడా నుంచి భారత్ ఆధారాలను కోరినప్పటికీ, అప్పటి ట్రూడో ప్రభుత్వం ఎలాంటి సాక్ష్యాలను అందించలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరిలో ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. మార్క్ కార్నీ ప్రధాని అయ్యారు. తాజా ఎన్నికల్లో గెలిచి మరోసారి ప్రధాని పదవి చేపట్టబోతున్నారు.

# డీజీపీ రేసులో ఆ ఏడుగురు..

**మొదటిపేజీ తరువాయి...**

తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి యూపీఎస్సీ తుది జాబితాను పంపనుంది. ఆ లిస్ట్ ఆధారంగానే కొత్త డీజీపీని నియమితులు కానున్నారు. అయితే, రాష్ట్రంలో డీజీపీ పోస్ట్‌కు గాను మొత్తం ఏడుగురు పోటీ పడుతున్నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రభుత్వం యూపీఎస్సీకి పంపిన లిస్ట్‌లో 1990 బ్యాచ్ చెందిన రవి గుప్త, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన ఆప్టే వినాయక్ ప్రభాకర్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, బి.శివధర్ రెడ్డి, డా.సౌమ్య మిశ్రా, శిఖా గోయల్ పేర్లు ఉన్నాయి. ఇక 1990 బ్యాచ్‌కు చెందిన రవి గుప్తాను రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ సర్కార్ డీజీపీగా నియ మించిన విషయం తెలిసిందే. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆయన స్థానంలో డా.జితేందర్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఇక రవి గుప్తాకు ప్రభుత్వం హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు కట్టబెట్టారు. సీనియర్ ఐపీఎస్‌లు అయిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఇదే ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా డిసెంబర్ 19న, సీవీ ఆనంద్ 2028 జూన్‌లో, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్‌లో, బి.శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28న, డా.సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30న, శిఖాగోయల్ 2029 మార్చిన సర్వీస్ నుంచి రిటైర్ అవ్వబోతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర డీజీపీగా ప్రభుత్వం ఎవరిని నియమిస్తుందనే దానిపై సస్పెన్స్ నెలకొంది.

# రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

అమరావతి,ఏప్రిల్29: ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. తదితర ఇతర నేతలు పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాళ్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ-డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ-డీపీ-జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగాప్రకటించడం..ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు- పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది.

# భూభారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి29:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులు వస్తారని, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పార్ట్ బి లో పెండింగ్ లోని భూమికి పరిష్కారం జరుగుతుందని, జిల్లాలోని అన్ని మండలాలలో భూభారతి భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి నిర్ణీత నమూనాలో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్, మండల పరిషత్ అభివఅద్ధి అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి29: జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ లతో కలిసి పరిశీలించి అనంతరం సంబంధిత శాఖల అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 287 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గం,,ల నుండి సాయంత్రం 5 గం,,ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని



తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒకనోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరినీ పంపించడం జరగదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుడి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి




## జైనూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జననినాదం,జైనూర్, ఏప్రిల్ 29:** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ నాయకురాలు ఆత్రం సుగుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావు, భీమ్ ఆర్మీ అజాద్ సమాజ్ పార్టీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు భరత్ భాగ్మారే లు పిలుపునిచ్చారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కాంబ్లే బాబాసాహెబ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ముందుగా కాశ్మీర్ లోని పాహెల్గాం లో జరిగిన పర్యాటకులపై ఉగ్ర దాడిని నిరసిస్తూ, మఅతి చెందిన భారతీయుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన ముస్లిం మైనారిటీల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించారాన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివి పించి విద్యవంతులుగా తీర్చిదిద్దిన రోజే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సరైన నివాళి అందించినట్లు ఉంటుందన్నారు. జయంతి వేడుకల్లో కవ్వాలి పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. సాయంత్రం వాహనంలో అంబేద్కర్ ఫ్లెక్సీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి భారీ శోభాయాత్ర నిర్వహించారు. శోభ యాత్రలో యువకులు డిజే ద్వారా ఆటపాటలు నృత్యాలు చేస్తూ ఉత్సవంగా ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, నాయకులు అంబాజీరావు, అన్నా బహుసాటే కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మావాలే దత్త, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంబ్లే బాబాసాహెబ్, అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు కాంబ్లే అన్నా రావు, సోన్ కామ్లే జనార్ధన్, శేషారావు, భూతాలే వెంకటేష్, కాంబ్లే జనార్ధన్ , సోన్ కాంబ్లె సిద్ధు,కిరణ్ భూతాలే, దావనే ప్రకాష్, సుద్దాల శ్రీనివాస్, నాయకులు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి29:** జిల్లాలోని రైసు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి జిల్లా పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో సన్నరకం, దొడ్డురకం వడ్లు 56 వేల 588 మెట్రిక్ టన్నులు అంచనా రావచ్చు అని, తదనగుణంగా సంబంధిత శాఖల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయని మిల్లర్లపై కఠిన చర్యలతో పాటు రైస్ మిల్లును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో పాటు ధాన్యం విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతుల కొరకు త్రాగునీరు, నీడ, మాయిశ్చర్ డ్రయర్ ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి, సబ్ కలెక్టర్ తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని, అధికారులు, కేంద్రాల నిర్వహకులకు తగు



సూచనలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులకు జిల్లాలో ఎలాంటి కొరత లేదని, టార్పాలిన్ల ఏర్పాటుకు మార్కెటింగ్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలింపుకు 46 వాహనాలు అందుబాటులో ఉన్నాయని, గతంలో లాగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైస్ మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యమును త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పక్క రాష్ట్రం నుండి వడ్లు జిల్లాలోకి రాకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు వెంకట్రావుపేట, గూడెం, సిర్పూర్-టి ప్రాంతాలలో ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖల సిబ్బందికి విధులు కేటాయించాలని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయం, రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అవసరమైతే పి.డి. యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తహసిల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని మండలాలలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన రామడుగు ముదిరాజ్ కులస్తులు



రామడుగు:29: రామడుగు మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 31 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను రామడుగు ముదిరాజ్ కులస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ గత కొద్ది సంవత్సరాలుగా పునర్నిర్మాణానికి నోచుకోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోవడానికి తన వంతు సహాయం చేసిన చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దీనికి సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ ముదిరాజ్ సంఘం పెద్దమనుషులకు సొసైటీ సభ్యులకు ముదిరాజ్ యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజు సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్ వైస్ చైర్మన్ నీలం రవి డైరెక్టర్లు పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు సామంతుల తిరుపతి రాగం రాజయ్య మామిడి సుదర్శన్ రాగం వెంకటి జిట్టవేణి అంజిబాబు పెసరి రాజమౌళి సామంతుల తిరుపతి రాగం లచ్చయ్య రాగం రాజేశం రాగం సంపత్ సిలివేరి కనకయ్య ఉప్పరి మహేష్ నీలం లక్ష్మణ్ బొమ్మరివేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టి



## మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌రావు

**జననినాదం,జైనూర్, ఏప్రిల్ 29:** ఆదివాసీల ఆరాధ్య దేవతలు కొలువుదీరిన పుణ్యక్షేత్రలో భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింద ని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని పోచంలద్ది గ్రామ పంచాయతీ పరిధిలో గల దేవుగూడ గ్రామంలో కొలువుదీరిన నాగ్బిడియా మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం పెద్ద దేవుడి సన్నిధిలో షేడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విశ్వనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి తో పాటు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తోందని అన్నారు. ఆలయాల్లో మౌలిక వసతులు కల్పించడానికి నిధులు విడుదలకు ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. దైవదర్శనం కోసం వచ్చిన భక్తులు సేద తీరేందుకు షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారాని ఆయన గుర్తు చేశారు. కాగా షేడ్ నిర్మాణపనులు ప్రారంభించడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మెస్రం గోవింద్ రావు, నాయకులు మెస్రం అంబాజీరావు , మెస్రం దౌలత్, గ్రామ పెద్దలు పాల్గొనారు.

# వ్యాపారస్తుల స్వచ్ఛంద బంద్ కు బీజేపీ మద్దతు



పెద్దపల్లి ప్రతినిధి: జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గామ్ లో హిందు పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడుల నిరసిస్తూ పెద్దపల్లి పట్టణంలో వార్తక వ్యాపార వాణిజ్య సముదాయల వారు మంగళవారం స్వచ్ఛంద సంపూర్ణ బంద్ నిర్వహించారు. దీనికి భారతీయ జనతా పార్టీ మద్దతు తెలిపి బంద్ లో పాల్గొన్నారు. దాడిలో మరణించిన పౌరుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ బైక్ ర్యాలీలు తీసి, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు పల్లె సదానందం అధ్యక్షతన జరగగా, పలువురు మాట్లా డుతూ జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో 370 ఆర్టికల్ రద్దు తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే పక్కనే ఉన్న పాకిస్తాన్ దుర్బుద్ధితో కాశ్మీర్ లోకి ఉ గ్రవాదులను పంపి మారణహోమం సృష్టించాలని ప్రయతిస్తూన్నారని కానీ వారి ప్రయత్నాలను భారత ప్రధాని నరేంద్రమోదీ వారి ఆట కట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ రక్షణ కోసం ఎంత దూరం వెళ్లేందుకైన సిద్ధమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివంగారి సతీష్, పర్శ సమయ్య, వెల్లంపల్లి శ్రీనివాస్, తుడి రవి, మౌటమ్ నర్సింగం, మంథని కృష్ణ, మొర మనోహర్, సంతోష్, విజయ్, బండ కరుణాకర్, మిట్టపల్లి వెంకటేశం, ఫహీమ్, సందీప్, రామగిరి అఖిల్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**జననినాదం,సిర్పూర్(యు) ఏప్రిల్ 29:** మండలంలోని నేట్నూర్ పంచాయతీలో గల సర్పంచ్ గూడ పరిధిలో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను కూలీలు చేస్తున్న ప్రదేశాలకు వెళ్లి మంగళవారం సిర్పూర్ (యు) ఎంపీడీవో కృష్ణారావు పరిశీలించారు. కూలీలు ఎండల తీవ్రత దృష్టిలో పెట్టుకొని ఉదయం పూటనే పనులు చేయాలని కూలీలకు టెంట్ల ద్వారా నీడ సౌకర్యంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ప్రతిరోజు కూలీల సంఖ్య తగ్గకుండా చూడాలని ఆయన ఏపీఓకు కోరారు. కూలీలు చేపట్టిన పనులు హాజరైన కూలీల మాస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.



# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళు ళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధిం చవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు.అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదా కా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నా మని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబ డతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు.టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబ డులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీ య వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శిం చారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవ చ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చుఅన్నది నిర్ధారించనున్నారు. దాంతోభయపడిపోతున్న విద్యా ర్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యా ప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది.కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు.ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ–దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా?1960-70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు?సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు.అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా




దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవా దానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేధావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. అమెరికన్ విద్యా సంస్థల క్యాంపస్‌లన్నీ ఉదారవాదులతో, వామపక్ష మూకలతో నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఎక్కడికక్కడ క్యాంపస్ నిరసనకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.ఈ నిర్ధారణను చాలా మంది వ్యతిరేకించవచ్చు. ఇప్పుడు జరుగుతున్నదానికి కారణం ట్రంప్ అనే వ్యక్తికి ఫాసిస్టు మైండ్‌సెట్ ఉండడమే అని వారు అంటారు. అటువంటి మైండ్‌సెట్ ఉన్న వ్యక్తి అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నిక కావడమే ఇప్పుడు నెలకొన్న సంక్షోభాన్ని వెల్లడి చేస్తోందని వారు గ్రహించాలి. సంక్షోభ సమయంలో తమ ఆధిపత్యం చేజారిపోకుండా కాపాడుకోడానికి పాలకవర్గాలు అప్పట్లో ఫాసిస్టులతో చేతులు కలిపినట్టే ఇప్పుడు నయా ఫాసిస్టులతో చేతులు కలుపుతున్నారు. ఇప్పుడు నెలకొన్న పరిస్థితికి ట్రంప్ గాని ఇక్కడ నరేంద్ర మోడీ కాని కారణం కాదు. వారిని అధికార పీఠం మీద పాలక వర్గాలు కూర్చోబెట్టడానికి కారణభూతమైనది ప్రస్తుతం నెలకొన్న సార్వత్రిక ఆర్థిక సంక్షోభమే.

ఈ సంక్షోభం తాలూకు ప్రత్యేక లక్షణం ఏమంటే, ఇందులోంచి బైట పడడానికి ప్రయత్నం చేసిన ప్రతీసారీ ముందున్నదాని కన్నా లోతైన సంక్షోభంలోకి కూరుకుపోవడం. అధిక సుంకాల యుద్ధం తదితర చర్యలతో ట్రంప్ ఇప్పుడు ఆ సంక్షోభం నుంచి బైటకు అమెరికాను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని ఆ ప్రయత్నాలు సంక్షోభాన్ని మరింత జటిలం చేసేస్తున్నాయి. ఇది ఆ సంక్షోభ లక్షణం. కాని కొందరు ఈ పరిస్థితికి ట్రంప్ చేసే పిచ్చి పనులే కారణం అని వాదిస్తున్నారు. ఆ పిచ్చి పనుల వెనుక ఉన్న అసలు కారణం అయిన సంక్షోభాన్ని గుర్తించడానికి నిరాకరిస్తున్నారు. వస్తూత్పత్తి రంగ పరిశ్రమల్ని తిరిగి అమెరికాకు రప్పించడానికి ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలు సర్వత్రా తీవ్ర అనిశ్చిత పరిస్థితి ఏర్పడదాని కి దారి తీశాయి. పైగా అమెరికాలో వాటి వలన ఆర్థిక మందగమనం మరింత పెరిగింది. దాంతో అమెరికా ఆ సుంకాల యుద్ధాన్ని తాత్కాలి కంగానైనా ఆపవలసి వచ్చింది. అలాగే అమెరికన్ డాలర్ విలువను ఎలాగైనా పెంచాలని ట్రంప్ చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టి అనేక దేశాలు డాలర్–రహిత వ్యాపారం వైపు మొగ్గు చూపడానికి, తద్వారా డాలర్‌కు ఉన్న బలాన్ని సైతం దెబ్బ కొట్టడానికి దారి తీశాయి.

ఇప్పుడ విదేశీ విద్యార్థులను వెనక్కి పంపేయాలని ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కూడా అలాగే బెడిసికొట్టక మానదు. క్లాసుల్లో చెప్పినది వినడం తప్ప తమ తమ స్వంత అభిప్రాయాలను వ్యక్తం చేయకూడదని, మానవాళిని ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళ గురించి ఎక్కడా నోరిప్పకూడదని ట్రంప్ ప్రభుత్వం ఆదేశిస్తున్నది. దాని వలన అమెరికన్ విద్యా వ్యవస్థే ఎక్కువగా దెబ్బ తినిపోతుంది. ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు 11 లక్షల మంది వరకూ ఉన్నారు. వారిలో అత్యధికులు ఫీజులు చెల్లించి చదువు కుంటున్నవారే. ఆ ఫీజులతోనే అమెరికన్ విద్యావ్యవస్థ నడవగలుగు తోంది. హార్వర్డ్, కొలంబియా వంటి యూనివర్సిటీలకు సైతం అమెరికన్ ఫెడరల్ ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపివేస్తోంది. "యూదు వ్యతిరేకుల" కేంద్రాలుగా అవి తయారౌతున్నాయన్నది ప్రభుత్వ ఆరోపణ. ఇప్పుడు ప్రభుత్వ నిధులూ నిలిచిపోయి, విదేశీ విద్యార్థులూ రావడం మానుకుంటే అమెరికన్ విద్యావ్యవస్థ గతి ఏమిటి? భిన్నమైన భావాల నడుమ నడిచే సంఘర్షణ లోంచే కొత్త కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సమాజ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. అటువంటి భావ సంఘర్షణను అణచివేయడం వలన అమెరికాకు కలిగే నష్టం అపారం. దాన్ని పక్కన పెట్టినా, ఆర్థికంగా కూడా ఆ యూనివర్సిటీలు నడవలేని పరిస్థితి ఎదురౌతుంది.మూడవ ప్రపంచ దేశాలకు ఈ పరిస్థితి ఒక కొత్త అవకాశాన్ని కల్పిస్తోంది. ఇంతకాలమూ తెలివైన మేధావులంతా అమెరికాకు వెళ్ళిపోతున్నారని, మేధో వలసలు జరిగిపోతున్నాయని బాధపడుతున్నాం. అత్యుత్తమమైన నిపుణుల్ని మన వద్ద నిలబెట్టుకోలేకపోతున్నాం అని వాపోతున్నాం. ఇప్పుడు అమెరికా వారిపట్ల వ్యవహరిస్తున్న తీరు మన వంటి దేశాలకు కొత్త అవకాశాలను ఇస్తున్నట్టే కదా? మోడీ ప్రభుత్వం ఈ పరిస్థితిని ఉపయోగించుకుని ఇక్కడి యూనివర్సిటీలను ప్రజాతంత్ర యుతంగా నడపడానికి పూనుకుంటుందని మనం ఆశించలేం. కాని మోడీకి ప్రత్యామ్నాయంగా రూపొందే శక్తులు ఈ పరిస్థితిని ఒక అవకాశంగా ఉపయోగించడానికి ప్రయత్నించాలి. జర్మనీలో హిట్లర్ యూదు మేధావులను వేధింపులకు గురి చేస్తున్నప్పుడు వారిలో అత్యధికులు జర్మనీని వదిలిపెట్టి ఇతర దేశాలకు వెళ్ళిపోయారు. అప్పుడే విశ్వభారతి యూనివర్సిటీని స్థాపించిన రవీంద్రనాథ్ టాగూర్ ఆ మేధావులలో కొందరిని తమ యూనివర్సిటీకి తీసుకురావడానికి ప్రయత్నించాడు. ఇప్పుడు కూడా దేశంలో ప్రజాతంత్ర శక్తులు ఎక్కడెక్కడ బలంగా ఉన్నాయో అక్కడల్లా అటువంటి ప్రయత్నాలే చేయాలి.

# ఉమ్మడి కల్వచర్లలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



కమాన్ పూర్ ఏప్రిల్ 29. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంహిదాన్ కార్యక్రమాన్ని మంగళవా రం నిర్వహించారు.ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు జై బాపు–జై భీమ్–జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కల్వచర్ల మెయిన్ రోడ్డు నుండి కురుమపల్లె మీదుగా లొం కకేసారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృ ద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందిం చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా భాగస్వామ్యమై పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమరయ్య, కొరుకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారు సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టే సందీప్, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, కాటం సత్యం, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమరయ్యలతోపాటు ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, చొప్పరి రాజయ్య, రొడ్డ భద్రయ్య, రొడ్డ సంపత్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, మేకల మారుతి, బోయిన కొమురయ్య, రాజయ్య, బూడిద రాజేందర్, ఇరుగురాల రమేష్, కొట్టె నాగరాజు, బండి సంపత్, టి. కే.స్వామి, గొట్టెముక్కుల మల్లేష్, దాసరి మనోజ్, ఆర్ల శ్రావణ్, పడాల ప్రసాద్, సూరం లక్ష్మీనారాయణ, గెల్లు పర్వతాలు, మిట్టపల్లి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# పెర్కెపల్లి లో వంతెనకు మంత్రి పొన్నం శంకుస్థాపన

హుస్నాబాద్: సైదాపూర్ మండల పెర్కెపల్లి లో 347.00 లక్షలతో పెర్కెపల్లి ల నుండి వెన్కేపల్లి వెళ్ళే రోడ్డు పై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేసారు. దశాబ్దకాలంగా బ్రిడ్జి లు లేక ద్వీపంలో మాదిరి తమ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో బ్రిడ్జి లు శంకు స్థాపన చేసుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం ప్రకటించారు.

గతంలో పేర్కెపల్లి లో వాగులో పడి కొట్టుకుపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయని ఇక నుండి వర్ష కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. పేర్కెపల్లి లో హైలెవల్ బ్రిడ్జి ల శంకుస్థాపన చేసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సైదాపుర మండల పేర్కపల్లి గ్రామానికి సంబంధించిన రెండు రోడ్లలో హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.పెరికపల్లి నుండి వెన్కేపల్లి బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లు , పెర్కెపల్లి నుండి దుద్దెనపల్లి మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లతో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందిప్రజల ఆకాంక్షల దాదాపు 7 కోట్ల రూపాయలు రెండు బ్రిడ్జిల వల్ల పెర్కెపల్లి గ్రామం ద్వీపం నుండి బయటపడి వివిధ గ్రామాలతో సంబంధాలు మెరుగుపడేలా సమాజంలో అడుగు పెడుతున్నారు.పెరికపల్లి గ్రామస్థులకు శుభాకాంక్షలు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం..అనుమతులు పొంది టెండర్ ప్రక్రియ పూర్తి అయి పనులు పూర్తి చేయాలని చెప్పం.ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధన్యవాదాలని అన్నారు.

# మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలి

## ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం వద్ద ధర్నా

## ఇంచార్జ్ ఎస్ టు జిఎం దొంత వెంకట రామారావు వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు




మణుగూరు ఏప్రిల్ 29: బీరాష్ట్ర ప్రభుత్వ మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ, లేదా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళ వారం నాడు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా కాంటాక్ట్ కార్మికులు స్థానిక జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఏరియా ఇన్ చార్జి ఎస్ ఓ టు జి ఎం దొంత వెంకట రామారావు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితనీ గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి, సివిల్ మేస్త్రిలను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి,ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలి ,కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పిఎఫ్ లెక్కలు చూపాలి పెండింగ్ పెన్షన్ అమలు చేయాలి రక్షణ పరికరాలు యూనిఫామ్ ఇవ్వాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ కామన్ యూనిఫామ్ ఖాకీ ఇవ్వాలని సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులందరినీ సింగరేణి కాంటాక్ట్ కార్మికులుగా గుర్తించి సంక్షేమ పథకాలు వేతన పెంపు అమలు చేయాలని కోరారు. ఓబీ వర్కర్లకు వేతనాలు పెంచాలని వోల్వో డ్రైవర్లను ఆపరేటర్లుగా గుర్తించాలని వేతనాలు పెంచాలని ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని, జాతీయ సెలవు దినాలు ప్రకటించాలని, సింగరేణి వైద్యశాలలో తొలగించిన ప్రైవేటు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తదితర 15 సమస్యలపై వినతిపత్రం అందజేశారు . పెద్ద ఎత్తున కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ కాంట్రాక్ట్ కార్మికులు కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, వై సంజీవరావు, పి వెంకటేశ్వర్లు, జి శ్రీను, కాంతారావు, బి చంద్రం, జి శ్రీనివాస్, టి రాముడు, లక్ష్మీనారాయణ, నాగమణి, ఎల్లమ్మ, సుందరం, రమాదేవి, రాజేష్,దేవేందర్ రా, శంకర్, తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ ప్రవేశాలకు డోర్ టు డోర్ అధ్యాపకుల క్యాంపెనింగ్

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 29: రానున్న విద్యా సంవత్సరానికి గాను 2025 -26 ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని అధ్యాపకులు వివిధ బృందాలుగా విడిపడి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులు అయిన విద్యార్థులను కలుసుకోవడానికి డిగ్రీ ప్రవేశాల కొరకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో చేరాలని, కళాశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలు మరియు దోస్త్ అడ్మిషన్ కు కావలసిన ధ్రువపత్రాలను తయారు చేసుకొని ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.





# మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..
# ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు. నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేందరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతు న్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధి కారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధా రంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహసనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయుటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

## ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు

**-ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు చేసేలా యువతకు ప్రోత్సాహం**
**-మొబిలిటీ వ్యాలీ పార్క్ భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు**



మంథని ప్రతినిధి,ఏప్రిల్ 29: తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పారిశ్రామిక వాడలను ఏర్పాటులి చేయనున్నట్లురాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. వీటిల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో అభివృద్ధి చేయనున్న "మొబిలిటీ వ్యాలీ పార్క్" కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 862 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పార్క్ ద్వారా దాదాపు పదివేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే, కావాలనే కొంత మంది పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారే ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంఎల్‌ఏలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో.. అంతర్జాతీయ నృత్య దినోత్సవం

కాకినాడ: స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరం లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ నృత్య దినోత్సవం సంధర్భంగా వాగ్దేవి నృత్య కళాశాల స్థాపకురాలుప్రముఖ కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి తేజేశ్వరరావు ని డా అద్దాల ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న జీన్-జార్జెస్ నోవెర్రే జన్మదినం సంధర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం జరుపుకుంటామని, ఆయన ఆధునిక బ్యాలెట్ యొక్క "పితామహుడు" అని, ప్రపంచ వ్యాప్తంగా ఈ తేదీన జరిగే కార్యక్రమాలు మరియు ఉత్సవాల ద్వారా నృత్య విద్యను ప్రోత్సహించడానికి ఈ రోజు కృషి చేస్తుందని అన్నారు. చాలా రకాల నృత్యాలను ఏరోబిక్ వ్యాయామాలుగా పరిగణించవచ్చని అవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని,బరువు నియంత్రణలో సహాయపడతాయని, ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢ త్వంతో అనుబంధించబడిన ఇతర ప్రయోజనాల ను తీసుకురాగలవ ని తెలిపారు. నృత్య సాధన లో మొత్తం శరీర కదలికలు ఉండటం వలన, శ్వాసక్రియ, రక్త ప్రసరణ మొదలైన శరీరంలోని వివిధ వ్యవస్థల మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను బాల్య దశ నుంచే శాస్త్రీయ నృత్యం లో శిక్షణ ఇప్పించినట్లయితే వారికి మంచి ఆరోగ్యం మరియు ఏకాగ్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా శ్రీవల్లి, డా యేరూష, భవాని ,తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల కదలికలపై అధికారులు అప్రమత్తం




తిరుపతి: తిరుపతి ప్రాంతంలో ఇటీవల ఏనుగుల కదలికలను గమనించిన దృష్ట్యా మరియు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, పిసిసిఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) స్పష్టమైన ఆదేశాల మేరకు, అటవీ శాఖ ప్రత్యేక ఏనుగుల టాస్క్ ఫోర్స్ను ఏర్పాటు చేసింది. ఈ ముందస్తు చర్య ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షించడం, స్థానిక వన్యప్రాణులను రక్షించడానికి నివారణ వ్యూహాలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. డిఎఫ్ఓ, తిరుపతి నేతృత్వంలోని ప్రత్యేక బృందంతో పాటు, డిఎఫ్ఓ, చిత్తూరు, స్క్వాడ్ డిఎఫ్ఓ, పిలేరు, స్క్వాడ్ డిఎఫ్ఓ, తిరుపతి మరియు సంబంధిత ఫారెస్ట్ రేంజ్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తారు. పంట నష్టాన్ని నివారించడానికి, సంభావ్య ఘర్షణలను తగ్గించడానికి మరియు నివాసితులందరి భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ మరియు వైద్య శాఖలు సహా ఈ సమన్వయంతో కూడిన విధానాన్ని అనుసరిస్తారు. మానవ-ఏనుగు సంఘర్షణల యొక్క ఏవైనా సంఘటనలను నివారించడం మరియు మన సమాజాల మరియు మన ప్రాంతంలోని విలువైన వన్యప్రాణుల భద్రతను నిర్ధారించడం ఏనుగుల టాస్క్ ఫోర్స్ యొక్క ప్రాధాన్యత. నిరంతర పర్యవేక్షణ మరియు నివారణ చర్యల యొక్క శీఘ్ర అమలు ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ టాస్క్ ఫోర్స్ ఒక ముఖ్యమైన ముందడుగు." అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో నివసించే గ్రామస్తులతో సహా, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# ఎల్లప్పుడూ యంగ్‌గానే కనిపించాలా..?

సినిమా తారలను చూస్తే ఎల్లప్పుడూ వారు యంగ్‌గానే కనిపిస్తారు. 50 సంవత్సరాల వయస్సులోనూ యవ్వనంగానే కనిపిస్తారు. అయితే వారు అలా కనిపించేందుకు ఎంతో కష్టపడతారన్న విషయం మాత్రం చాలా మందికి తెలియదు. వారు సినిమాల్లో నటించాలి కనుక యంగ్‌గా ఉంటేనే బాగుంటుంది. కనుక ఆ ఫిజిక్‌ను మెయింటెయిన్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటారు. వ్యాయామం చేయడంతోపాటు స్ట్రిక్ట్ డైట్‌ను కూడా పాటిస్తుంటారు. అయితే మన శరీరాన్ని యవ్వనంగా ఉంచడంలో ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. మనం తీసుకునే ఆహారాలే మన శరీనాన్ని యవ్వనంగా ఉంచుతాయి. అనారోగ్యాల బారిన పడకుండా చూస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం పలు ఆహారాలను తినడం వల్ల ఎల్లప్పుడూ యంగ్ గా ఉండేలా చూసుకోవచ్చు. దీంతో అందరి దృష్టి మీపైనే పడుతుంది. ఇక అందుకు ఏయే ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**గ్రీన్ టీ..:** రోజూ 2 నుంచి 3 కప్పుల గ్రీన్ టీని సేవిస్తుండడం వల్ల ఎల్లప్పుడూ చర్మాన్ని యవ్వనంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయేలా చేస్తాయి. దీంతోపాటు తీవ్రమైన వ్యాధులు రాకుండా చూస్తాయి. కనుక గ్రీన్ టీని రోజూ తాగుతుంటే ఆరోగ్య ప్రయోజనాలు కలగడమే కాకుండా శరీరాన్ని ఎల్లప్పుడూ యవ్వనంగా ఉంచుకోవచ్చు. చర్మం కాంతివం తంగా మారి మెరుస్తుంది. అలాగే వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సాల్మన్ వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ



యాసిడ్లు, ప్రోటీన్లు, సెలీనియం, ఆస్టాజాం తిన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేసేందుకు దోహదపడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక చేపలను తరచూ తింటుండాలి.

**డార్క్ చాకొలెట్లు..:** డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా ఉంటుంది. వీటిల్లో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని సంరక్షిస్తాయి. దీంతో చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. వృద్ధాప్య ఛాయలు అంత త్వరగా రావు. అవిసె గింజలలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఈ గింజల్లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మం పొరలను సంరక్షిస్తుంది. చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉండేలా చేస్తుంది. దీంతో చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. కనుక అవిసె గింజలను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. **దానిమ్మ పండ్లు..:** చూసేందుకు ఎరుపు రంగులో దానిమ్మ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఇవంటే చాలా మందికి ఇష్టమే. అయితే దానిమ్మ పండును రోజూ ఒకటి తింటున్నా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో చర్మ కణాలు పునరుత్తేజం చెందుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. రోజూ దానిమ్మ పండును తినడం ఇష్టం లేకపోతే దాని జ్యూస్‌ను అయినా తాగవచ్చు.దీంతో చర్మాన్నియంగ్‌గాఉంచుకోవచ్చు. అలాగే చెర్రీలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా చర్మం ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటుంది. చెర్రీ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తికి దోహదం చేస్తాయి. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా పలు రకాల ఆహారాలను తింటే చర్మాన్ని ఎల్లప్పుడూ యంగ్‌గా కనిపించేలా చేయవచ్చు.

## చుంచుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు
# రైతుల పడిగాపులు



చుంచుపల్లి, ఏప్రిల్ 29 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని రాంపురం, అంబేద్కర్‌నగర్ పంచాయతీలకు చెందిన సుమారు 120 మంది రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయబోయే పాయింట్ వద్దకు చేర్చి ఎదురు చూపులు చూస్తున్నారు. అసలే అకాల వర్షాలు కురుస్తున్నాయని, ధాన్యం తడిస్తే వాటిని ఆరబెట్టడం, తేమశాతం పెరగడం, రంగు మారడం వంటి ఇబ్బందులు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తేమ శాతం తగ్గేందుకు గత వారం రోజుల నుండి ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోళ్లకు ఏర్పాటు చేసుకున్నారు. కానీ ఇంతవరకు కొనుగోళ్లు మాత్రం ప్రారంభం కాలేదు. ఇంకా ఆలస్యం అయితే ఏ వర్షం వచ్చి ధాన్యం తడుస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద తూర్పార పట్టే మిషన్ సైతం ఒకటే ఉందని, సుమారు 100 మందికి పైగా ఉన్న రైతులకు ఆ ఒక్క మిషన్ సరిపోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఏసీఎస్ అధికారులు సైతం పట్టాలు అందరికీ ఇవ్వడం లేదని, వర్షం వస్తే వడ్లు తడిచి ముద్ద అవుతాయని, పట్టాలు అందరికీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



# లోపాలు సరిదిద్దాలి




ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు ఏప్రిల్ 20న వెలువడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ రాకతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. మొత్తం 16,347 పోస్టులను ప్రభుత్వం భర్తీకి ఉపక్రమించడం స్వాగతించదగినది. కాగా నోటిఫికేషన్‌లో లోపాలు ఉద్యోగార్థులను కలవరపెడుతున్నాయి. పలు సందిగ్ధాలకు, గందరగోళానికి గురి చేస్తున్నాయి. మెగా డిఎస్‌సి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన నాటి నుంచి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి డిమాండ్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరు శాతం గిరిజనులకే ఇచ్చేందుకు ఉద్దేశించిన జిఒ నెం.3 ని తాము అధికారంలోకొస్తే పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడేమో ఆ ప్రస్తావన లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయ నిశ్చయించడం చూస్తుంటే ఎన్నికల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మర్చిపోయినట్లే కనిపిస్తోంది. డిఎస్‌సిలో 1,600 పోస్టుల వరకు ఏజెన్సీలో వస్తాయి. వాటిని ఇతర ప్రాంతాల వారితో నింపితే స్థానిక గిరిజన యువతకు తీరని అన్యాయం వాటిల్లుతుంది. ఇది రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంత గిరిజనుల హక్కులను కాలరాయడమే. యువత ఆందోళన బాట పట్టారు. మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతోనైనా జిఒనెం.3ని పునరుద్ధరించి ఎన్నికల హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఆర్డినెన్స్ తేవాలి. డిఎస్‌సి అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం మార్కుల అర్హత. ఎస్‌టి, ఎస్‌సి, బిసి, వికలాంగులకు తప్పనిసరిగా 45 శాతం మార్కులుండాలన్న నిబంధన ఆయా తరగతుల అభ్యర్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంటర్‌లో, డిగ్రీలో, పి.జి.లో 40 శాతం మార్కులొచ్చిన వారు డైట్, బిఇడి చేశారు. టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించారు. కాగా ఇప్పుడు 45 శాతం మార్కులను అర్హతగా పేర్కొనడం వలన వీరందరూ అన్యాయానికి గురవుతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులను ఉద్యోగానికి దూరం చేసే, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే 'మార్కుల' నిబంధనను సడలించాలని ఉద్యోగార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభ్యర్థులను బాధిస్తున్న మరో ముఖ్యాంశం వయో పరిమితి. ఏడేళ్లుగా డిఎస్‌సి లేదు. ఉద్యోగం కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వారి వయసు మీరిపోయింది. ఈ తరుణంలో వయో పరిమితి 47 ఏళ్లు చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అభ్యర్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఒక జిల్లాకు ఒకే పేపర్ ఉండాలన్న కోర్కెలూ వ్యక్తమవుతున్నాయి. మెగా డిఎస్‌సి కోసం కూటమి ప్రభుత్వం తొలి సంతకం చేసి దాదాపు పది నెలలైంది. నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా నోటిఫికేషన్ వచ్చింది. కసరత్తుకు బోల్డంత సమయం తీసుకుంది. విద్యాహక్కు చట్టం, హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పోస్టులు భర్తీ కావాలని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. పాఠశాలల విలీనం, జాతీయ విద్యా విధానం అమలు వలన టీచర్ పోస్టులు తగ్గుతున్నాయన్న ఆవేదన నెలకొంది. కూటమి ప్రభుత్వం మాత్రం 16 వేల చిల్లర పోస్టులనే భర్తీ చేస్తోంది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతో లింకు పెట్టి కొన్ని నెలలపాటు నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై పాక్షికంగానే నిర్ధారణ చేశారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు చేస్తున్నారు. జనగణన పూర్తయ్యాక జిల్లా యూనిట్ అని చెబుతున్నారు. ఎస్‌సి వర్గీకరణ పద్ధతి ప్రకారం జరగలేదంటూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు పడ్డాయి. వాటిపై కోర్టులు ఏం నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాలి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 1న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తారు. ఇంతా చేసినా విద్యా సంవత్సరంలో రెండు నెలలు గడిచిపోతాయి. ఏవైనా అవాంతరాలొస్తే ఇంకెంత ఆలస్యమవుతుందో! నోటిఫికేషన్‌లో లోపాలను సరిదిద్ది రీనోటిఫికేషన్ ఇచ్చి తమకు న్యాయం చేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌ను అంగీకరించడం ప్రభుత్వ ధర్మం!

## సంబరాల్లో టి ఆర్ ఎస్ శ్రేణులు



కొడిమ్యాల ఏప్రిల్ 29: కొడిమ్యాల టి ఆర్ ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఛలో వరంగల్ సభ విజయవంతం కావడంతో ఇన్నాళ్లు ఎలాంటి కార్యక్రమాలు చెయ్యకపోవడంతో కొంత నిరూత్సహంగా ఉన్న టి ఆర్ ఎస్ శ్రేణుల్లో కెసిఆర్ సభ విజయవంతం కావడంతో ఉత్సహన్ని నింపాయి. చొప్పదండి నియోజక వర్గ స్థాయి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడంతో టి ఆర్ ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కెసిఆర్ ప్రసంగాన్ని వినడానికి ఆసక్తి చూపారు. మండలంలో గ్రామాల నుండి టి ఆర్ ఎస్ నాయకులు వెళ్లడంతో టి ఆర్ ఎస్ బలగం బలంగానే ఉంది ఏదేమైనా కెసిఆర్ తలపెట్టిన ఛలో వరంగల్ సభ టి ఆర్ ఎస్ కు టానిక్ ల పంచేస్తుందనడం లో సందేహం లేదు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

### ఎం ఈ ఓ ఇల్లందుల విజయకుమార్



కమాన్ పూర్ ఏప్రిల్ 29: మే 1నుండి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరం 2025 ను సద్వినియోగం చేసుకోవాలని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ మంగళవారం కోరారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశానుసరం పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరం 2025 ను మే 1నుండి జూన్ 10 వరకు నిర్వహించనున్నారు, దీని కోసం వాలంటరీస్ లను ఆ పాఠశాల పరిధిలోని గ్రామములో డిగ్రీ చదువు కున్న అభ్యర్థుల ను ఎంపిక చేసుకొని వారికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమన్ పూర్ లో మంగళవారం నాడు కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అధ్యక్షతన శిక్షణను ఇచ్చారు,.ఈ శిక్షణ లో కమాన్ పూర్ మరియు రామగిరి మండలాల వాలంటరీలు పాల్గొన్నారు, సుమారు 30 మంది వాలంటరీలకు జిల్లా రిసోర్స్ పర్సన్లు నల్ల రవి, జి దేవేందర్ రెడ్డి ఒక రోజు శిక్షణను అందించారు,ఈ శిక్షణ కార్యక్రమం లో ఎం ఈ ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల లోని సామర్థ్యలను,లేర్నింగ్ గ్యాప్స్ లేకుండా ఈ వేసవి శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని అన్నారు.రోజు ఉదయం 8గంటల నుండి 10:30 వరకు వాలంటరీలు ఆటలు, డ్రాయింగ్, తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు బోదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలోరామగిరి మండల విద్యాధికారి కొమురయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. శోభన్ రావు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ప్రభాకర్, మమత హకీమ్ లు పాల్గొన్నారు.

## కెనడాలో ఖలిస్థానీ అనుకూల పార్టీకి భారీ షాక్



కెనడాకు చెందిన ఖలిస్థానీ అనుకూల నేత, న్యూడెమాక్రెటిక్ పార్టీ చీఫ్ జగ్‌మీత్ సింగ్‌కు తాజా ఎన్నికల్లో భారీ షాక్ తగిలింది. ఎన్నికల్లో ఓడిపోవడంతో ఆయన పార్టీ పగ్గాలనూ వదులుకున్నారు. బ్రిటీష్ కొలంబియా ప్రావిన్స్‌లోని బర్నబీ సెంట్రల్ సీటులో తనకు వరుసగా మూడో విజయం దక్కుతుందనుకున్న జగ్‌మీత్ చివరకు ఓటమి చవి చూశారు. ప్రత్యర్థి లిబరల్ పార్టీకి చెందిన అభ్యర్థి వేడ్ ఛాంగ్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. సింగ్‌కు 27 శాతం ఓట్లు రాగా వేడ్‌కు 40 శాతం ఓట్లు దక్కాయి. ఇక సింగ్ సారథ్యంలోని ఎన్‌డీపీకి కూడా ఈ ఎన్నికల్లో భారీ షాక్ తగిలింది. పార్టీకి ఈ ఎన్నికల్లో సీట్ల సంఖ్య రెండంకెలను దాటే అవకాశం లేకపోవడంతో జాతీయ హోదా కూడా కోల్పోనుంది. కెనడాలో 12 సీట్లు గెలుచుకున్న పార్టీకి జాతీయ హోదా దక్కుతుంది. ఈ ఫలితాలపై సింగ్ నిరాశ వ్యక్తం చేశారు. "ఇది పార్టీ అభిమానులకు నిరాశ కలిగించేదే. ఈ విషయం నాకూ తెలుసు. మెరుగైన కెనడా కల సాకారం కాదన్న ప్రత్యర్థుల మాటలను నమ్మిన రోజూ అసలైన ఓటమి. ఇది కాదు" అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. మరిన్ని సీట్లు రానందుకు కాస్త విచారంగా ఉన్నా తాము పోరాడిన విధానంపై మాత్రం సంతృప్తి వ్యక్తం చేశారు. భయం కంటే ఆశావాహ దృక్పథాన్నే తాను ఎల్లప్పుడూ ఎంచుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా తన తల్లి చెప్పిన స్ఫూర్తివంతమైన వ్యాఖ్యలను కూడా షేర్ చేశారు. ప్రధాని మార్క్ కార్నీ సారథ్యంలోని లిబరల్స్ తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని అక్కడి మీడియా ఇప్పటికే ప్రకటించింది. అయితే, లిబరల్స్ పూర్తి మెజారిటీ సాధిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యర్థి కన్జర్వేటివ్ పార్టీ 147 స్థానాల్లో లీడ్‌లో ఉండగా లిబరల్స్ 164 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికల కౌంటింగ్ ఇంకా కొనసాగుతోంది. హౌస్ ఆఫ్ కామన్స్ సభలో 172 సీట్లు గెలిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుంది. జస్టిన్ ట్రూడో తప్పుకున్న తరువాత కార్నీ పార్టీ, ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. గతంలో ఆయన కెనడా, బ్రిటన్‌లో సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌గా సేవలందించారు. కన్జర్వేటివ్ పార్టీ నేత పియర్ పొలియేవర్.. ప్రధాని అయ్యే అవకాశాన్ని ఈ సారి కోల్పోయినప్పటికీ బలమైన ప్రతిపక్షంగా సభలో అడుగుపెట్టే ఛాన్సుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## డి ఎం హెచ్ ఓ పై దాడికి నిరసన



కమాన్ పూర్ ఏప్రిల్ 29: పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని అన్న ప్రసన్న కుమారి పై పై దాడికి నిరసనగా కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఇటీవలే గోదారి ఖనిలోని ప్రైవేట్ ఆస్పత్రి మమత హాస్పిటల్ పై ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కాన్ సెంటర్ ను అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. దీంతో జిల్లా వైద్యాధికారిని అగౌర పరుస్తూ హాస్పిటల్ సిబ్బంది చేసిన తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలను ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఇందులో డి లలిత, జి శ్రీనివాస్ రెడ్డి, ఎం రాజేశ్వరి, శ్రీకాంత్, స్వర్ణలత, జి శారద, బాల భారతి ,శ్రీలత, శ్రీనివాస్, మల్లేశ్వరి ,శ్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ సభ సూపర్ సక్సెస్ ఎమ్మెల్యే మాధవరం



కూకట్ పల్లి: తెలంగాణ రాష్ట్ర మంత్రులు సిగ్గు విడిచి మాట్లాడుతు న్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు. వరంగల్ లో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల పై మూకుమ్మడిగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. లక్షల మంది సభకు హాజరైతే బాహుబలి గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేయడంపై అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వరంగల్ నాయకులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎలా జరిగిందో వారిని అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. 15 నెలలలోనే కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు విరక్తి వచ్చిందని కేసీఆర్ మాట్లాడుతున్న సమయంలో సీఎం, సీఎం అంటూ నినాదాలు చేయడంతోనే మీ పని తీరు అర్థమైందని విమర్శించారు.సభకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు త్వరలోనే మళ్ళీ కేసీఆర్ సీఎం కాబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఉద్యోగుల రాకపోకలపై ఆంక్షలు ఎత్తివేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్:29: సింగరేణి కార్మికుల గుండెకాయ ఉద్యోగులకు దేవాలయం లాంటి హెడ్ ఆఫీస్ లో కార్మికుల రాకపోకలపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ మణుగూరు కు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు మంగళవారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు ఇన్చార్జి డైరెక్టర్ పా కొప్పుల వెంకటేశ్వర్లు కి ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు దేవాలయాలు ముస్లింలకు మసీదులు క్రైస్తవులకు చర్చిలు, సిక్కులకు స్వర్ణ దేవాలయం ఎంతనో సింగరేణి ఉద్యోగులకు వారి హృదయాలలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కు అంతటి గొప్ప స్థానం అంతటి భక్తి భావం ఉన్నదనీ. తమ కష్టాలు చెప్పుకోవడం కోసం ఆలయానికి మందిరాలకు భక్తులు ఎలా వెళతారో తమ సమస్యలు చెప్పుకోవడం కోసం కూడా హెడ్ ఆఫీస్ కి ఉద్యోగులు అలా వస్తారు. కానీ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఉద్యోగుల రాకపోకలపై సెక్యూరిటీ విభాగం అమలు చేస్తున్న ఆంక్షలు కార్మికుల ఉద్యోగుల ఆగ్రహానికి, ఆవేదనకు కారణభూతం అవుతున్నాయన్నారు. మాజీ కార్మికులను కార్మిక నాయకులను అయితే మరి చిన్న చూపు చూస్తున్న పరిస్థితి వారు ఏదైనా వినతి పత్రం అందజేయాలని హెడ్ ఆఫీస్ కు వస్తే వారి పట్ల సెక్యూరిటీ విభాగం వారు అనుచితంగా ప్రవర్తించడమే కాక ఆంక్షల పేరుపై వారితోపాటు ఒక కెమెరా సెల్ తో సెక్యూరిటీ గార్డును వెంట పంపడం చివరికి బాత్రూంకి వెళ్దాం అన్నా తప్పని ఇబ్బంది పురాణాలలో హరిశ్చంద్రుని వెనుక నక్షత్రకుడి పాత్రను గుర్తు చేస్తున్నారనీ ఆయన ఆవేదన చేశారు.దళితులకు ఆలయాలలో ప్రవేశం ఉండదని కొన్ని రాష్ట్రాలలో కొన్ని సందర్భాలలో వార్తలు వింటూ ఉంటాం కచ్చితంగా అలాంటి సంఘటనలే హెడ్ ఆఫీస్ లో కార్మిక నాయకులకు సింగరేణి ఉద్యోగులకు ఎదురవుతోందనీ ఆయన వాపోయారు. కాంట్రాక్టర్లు కావచ్చు పైరవి కారులు కావచ్చు కార్లలో వస్తే వారికి ఎలాంటి ఆంక్షలు ఉండవని పైగా వారికి సలాం కొట్టి మరీ లోనికి సాగనంపుతారు కాలినడకన లేదా ద్విచక్ర వాహనంపై వస్తే వారి పట్ల చిన్నచూపు కొంతమంది సెక్యూరిటీ అధికారులు గార్డులు కూడా అతిగా ప్రవర్తిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని ఇలాంటి సంఘటనలు కార్మికుల్లో సంస్థ పట్ల వ్యతిరేకతను మూటగట్టుకుంటుందన్నారు ఇది సంస్థకు శ్రేయస్కరం కూడా కాదు ప్రత్యేక తెలంగాణ రాకముందు ఈ పరిస్థితి లేదనీ బలరాం ఎండి అయిన తర్వాత పరిస్థితిలో మార్పు వస్తుందని ఉద్యోగులందరు భావించారనీ, హైదరాబాద్ ప్రజాభవన్ లో మార్పులాగా సింగరేణి భవన్, హెడ్ ఆఫీస్ లో కూడా కొంత మార్పు కనిపించిన మాట వాస్తవం ఎందుకో కానీ అంతే వేగంగా మరలా నిబంధనలు ఆంక్షలు మరింత కఠిన తరం చేస్తున్నారన్నారు చివరికి హైదరాబాద్ కార్పొరేట్ కార్యాలయంలో కూడా అచ్చు ఇలాంటి పరిస్థితి ఉద్యోగులకు ఎదురవుతున్నదనీ, దయచేసి సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలలో శ్రమజీవులు చీకటి సూర్యులు సింగరేణి ఉద్యోగుల ఆత్మ తల్లి లాంటి సింగరేణి కంపెనీ ఉద్యోగులు సంస్థ కోసం అహర్నిశలు కష్టించి పనిచేస్తున్న ఉద్యోగులు తమ కష్టాలు చెప్పుకునేందుకు హెడ్ ఆఫీస్ రాకపోకలపై ఆంక్షలు సడలించాలని వారికి తగు గౌరవం ఇవ్వాలని అతిగా ప్రవర్తిస్తున్న సెక్యూరిటీ విభాగం అధికారులపై కావచ్చు గార్డులపై కావచ్చు మర్యాద నడుచుకోవాలని వారికి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం నిబంధనలు ఉండకూడదని కాదు అతి మాత్రం అతినే అది ఆయన తమ ఆవేదన వెలిబుచ్చినట్లు తెలిపారు అదేవిధంగా జి.ఎం పర్సనల ఐ ఆర్ అండ్ పిఎం కవితా నాయుడు మేడం కూడా కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రాలు అందజేస్తే ఫోటో దిగేటందుకు నిరాకరిస్తున్నారనీ. అంతేకాదు సీనియర్ నాయకులు ఎవరన్నా మేడంని కలుద్దామని వస్తే మర్యాద కోసం అన్నా కనీసం కూర్చోమని కూడా అనరు ఈ అంశం పట్ల కూడా కార్మిక సంఘాలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. ఆమె సింగరేణి అధికార ప్రతినిధి అని అన్యథా భావించక వారు కూడా ఈ అంశాన్ని కూడా గమనించాలనీ సమస్య పరిష్కారం అయినా కాకున్నా పెద్దపెద్ద నాయకులే వినతి పత్రాలు తీసుకుని ఫోటో దిగుతారు చివరికి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న గౌరవ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి సింగరేణి మంత్రి గౌరవ బట్టి విక్రమార్క , రెవెన్యూ మంత్రి గౌరవ శ్రీనివాస్ రెడ్డి మరియు ఎండి బలరాం కూడా ఎదుటివారు చెప్పేది విని వారు ఎంత చిన్నవారైనా నవ్వుతూ ఫోటో దిగుతారు కొత్తగా పదవి బాధ్యత చేపట్టిన డైరెక్టర్ గా మీతో ఫోటో దిగిన వారు ఎంతగానో సంతోషపడతారు చాలాచోట్ల వారి గురించి వారి మంచితనం గురించి వినటమే కాదు ప్రత్యక్షంగా చూశాం మేడంతో పాటు ఇతర అధికారులు కూడా వినతి పత్రాలు అందజేసే సమయంలో అందుకోవటంతో పాటు ఫోటో కూడా దిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను ఫోటో దిగితే పోయేదేమీ లేదు ఎదుటి వారికి ఎంతో సంతృప్తిస్తుందనీ సంస్థ శ్రేయోభిలాషిగా నా విజ్ఞప్తి పరిశీలిస్తారని కూడా ఆకాంక్షిస్తున్నాననీ ఆ లేఖలో బాబు అభిప్రాయపడ్డారు. పరిస్థితిలో మార్పు రాకపోతే హైదరాబాద్ ఎండి ని కూడా కలిసి హెడ్ ఆఫీస్ ఆంక్షలు పై వారి దృష్టికి తీసుకువెళతానని కర్నే బాబురావు విలేకరులు తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసగా

# పెద్దపల్లి బంద్..

### తెరచుకోని దుకాణాలు



పెద్దపల్లి: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి వ్యతిరేకంగా పెద్దపల్లిలో బంద్ నిర్వహిస్తున్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన మృతుల ఆత్మకు శాంతిచేకూరాలని కోరతూ పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. ఒక్క షాపు కూడా తెరచుకోకపోవడంతో వీధులన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. పెద్దపల్లి కూరగాయల మార్కెట్ జెండా చౌరస్తా కామన్ రోడ్‌లో బంద్ సంపూర్ణంగా జరుగుతున్నది.

**ఉగ్రదాడితో అప్రమత్తమైన ప్రభుత్వం..:** పెహల్‌గామ్ ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉగ్రవాదుల కోసం ఐదు రోజులుగా వేట కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలోనే కశ్మీర్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను మూసివేసింది. పెహల్‌గామ్ ఉగ్రదాడిపై ఆగ్రహంతో ఉన్న సైన్యం.. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంతో రగిలిపోతున్న ముష్కరులు.. పెద్ద ఎత్తున దాడులు, హత్యలకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి



హెచ్చరికలు వస్తున్నాయి. కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా సంస్థల హెచ్చరికలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.



### పేహల్గాం మృతులకు నివాళులర్పించిన మణుగూరు ఏరియా అఖిలపక్ష..

# కార్మిక సంఘాలు

### చరిత్రలో చీకటి రోజు ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు

మణుగూరు ఏప్రిల్ 29 పేహల్గాం ఉగ్ర దాడి పాశా వీక, అనాగరికమైన చర్య అని చరిత్రలో చీకటి రోజు అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని మణుగూరుసింగరేణి ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏరియా ఓసీ-2లో జరిగిన పెహల్గాం మృతుల సంతాప సభ నిర్వహించారు. మృతుల సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేహల్గాం అమరులకు జోహార్లు అంటూ సామూహికంగా నినదించారు అనంతరం జరిగిన సంతాప సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పేహల్గాంలో టెర్రరిస్టులు అత్యంత క్రూరంగా దాడి చేసి ఇరవయి ఆరుగురు భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ పర్యాట కులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. భూలోక స్వర్గం కాశ్మీరును నరకప్రాయంగా మార్చిన సంఘటన పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారనీ మృతులకు సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. టెర్రరిస్టుల దాడిని కులమతాలకు అతీతంగాయావత్ భారత్‌ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు ఐ ఎఫ్ టియు నాయకులు యస్ డినాసర్ పాషా అధ్యక్షత వహిం చగా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, శనిగరపు కుమారస్వామి, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణం రాజు, మల్లికార్జున్, సిఐటియు నాయకులు మంద నరసింహారావు, వల్లూరి వెంకటరత్నం, సత్ర పల్లి సాంబశివరావు, కోడిసాల రాములు వివిధ కార్మిక సంఘాల నాయకులు లక్ష్మణరావు, ఇందూరి శంకర్, జానీ, వి సుదర్శన్ రావు, రామారావు, అంజయ్య ఎం శ్రీనివాస్, ప్రవీణ్, మాజీ సైనికులు పెరుమాళ్, రాధాకృష్ణఅధికారులు సూపర్వై జర్లు సింగరేణికార్మికులు కాంట్రాక్ట్‌కార్మికులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థి వేదాన్షిత్ రెడ్డి ప్రపంచ రికార్డు...



కొడిమ్యాలఏప్రిల్ 29: కరీంనగర్ చాక్లెట్ కిడ్స్ స్కూల్ లో మూడో తరగతి చదువుతున్న కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మందల మందల కార్తీక్ రెడ్డి కుమారుడు వేదాన్షిత్ రెడ్డి తన అద్భుత మేధాశక్తితో ప్రపంచ రికార్డు సాధించాడు . మల్టీ టాలెంటెడ్ చైల్డ్ ప్రాడిజి గా గుర్తింపు పొందడమే కాకుండా నేషనల్ సూపర్ మెమరీ చాంప్ అవార్డు సైతం కైవసం చేసుకున్నారు. కంప్యూటర్ కోడింగ్ అయిన బైనరీ డిజిట్స్ 10011... సిరీస్ ను 100 సంఖ్య గల నంబర్లను ఒకసారి చూసి పూర్తిగా జ్ఞాపకం ఉంచుకొని ప్రదర్శించారు. దీంతోపాటు శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి వికటకవి తెనాలి రామకృష్ణుడు సృష్టించినటువంటి తోక మేక మేక తోక... అనే టంగ్ ట్విస్టర్ పదజాలాన్ని 100 సార్లు చెప్పినప్పుడు వాటిని రాయడానికి 15 నిమిషాలు పడితే తను కేవలం 100 సెకన్లలోనే గుర్తుంచుకొని ప్రపంచ రికార్డు సాధించారు. ఎంతో అద్భుత మేధస్సు ఉన్నటువంటి ఈ చిన్నారి బాలుడు భారత రాజ్యాంగ జీకే, స్టేట్స్ క్యాపిటల్స్ తో పాటు భగవద్గీత మరియు ఇతర శ్లోకాలు సైతం చెప్పి అందరిని అబ్బురపరిచారు. తన టాలెంట్ను గుర్తించినటువంటి చేంజ్ మెమరీ అకాడమీ డైరెక్టర్ ప్రముఖ మెమరీ ట్రైనర్ డాక్టర్ వేణు కుమార్ ఈ బాలుడికి శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కంప్యూటర్లో ఫోల్డర్స్ క్రియేట్ చేసినట్టుగా మన మైండ్ లో కూడా హోల్డర్స్ క్రియేట్ చేయవచ్చని, ఈ పద్ధతిని మెమరీ ఫైలింగ్ అంటారని తెలిపారు. ఈ బాలునికి మెమరీ టెక్నిక్స్ నేర్పించి రికార్డు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి వేదాన్షిత్ చిన్న ప్రాయంలోనే చేసినటువంటి ఈ రికార్డు ఎంతోమంది చిన్నారులకు ఆదర్శంగా ఉంటుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీయడంలో తామెప్పుడు ముందు ఉంటామని తెలిపారు. తల్లిదండ్రులు పావని నాగలక్ష్మి, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వేదన్షిత్ ఇవాళ రికార్డు సాధించి తమకెంతో సంతోషాన్ని కలిగించాడని వారు హర్షం వ్యక్తం చేశారు. తమ బాలుని అద్భుత మైన టాలెంట్ కు తగిన గుర్తింపుని ఇచ్చిన శిక్షకులకు మరియు చేంజ్ మెమరీ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. అలయన్స్ క్లబ్ గవర్నర్ పోలు సత్యనారాయణ, సౌత్ మల్టిపుల్ వైస్ చైర్మన్ మోర అంజయ్య, చాక్లెట్స్ ప్రిన్సిపల్ శ్రీవిద్య, ట్రైనర్స్ తిరుపతి, అశోక్ సామ్రాట్, సదానందం బంధుమిత్రులు,సభ్యులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలు

వికారాబాద్: జిల్లా కేంద్రంలో రోజు రోజుకి దొంగతనాలు పెరిగిపోతున్నాయి. పోలీస్ స్టేషన్ లేని ఏదో మారు ప్రాంతంలో జరిగినట్టుగా దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకైతే నగదు, ఆభరణాలు మాత్రమే దొంగలించారు. ఈ దొంగలను ఎవరైనా పట్టుకోవాలని చేసే ప్రయత్నంలో ప్రజల ప్రాణాలు పోతే ఏంటి పరిస్థితి అని వికారాబాద్ పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత రాత్రి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం ఎదురుగానే నాలుగు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. ఇంత ధర్జాగా దొంగతనం చేస్తున్నారంటే ఎన్ని రోజుల నుండి ఆ ఇళ్లపై కన్నేసి ఉంచారోఆ దొంగలు. రాత్రి వేళల్లో అనుమానస్పదంగా కనిపించే వారిని గుర్తించే విధంగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్..



హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. తమ డిమాండ్లపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించకపోవడంతో.. మే 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నాయి. బస్సులన్నీ డిపోలకే పరిమితం కానున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 27న ఇచ్చిన సమ్మె నోటీసుపై సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం, లేబర్ కమిషనర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు సిద్ధమయ్యారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్టీసీ జేఏసీ ఇటీవలే అన్ని కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. 'తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలది ఇక నుంచి ఒకే మాట, ఒకే బాట.. అదే సమ్మెబాట' అని అన్ని సంఘాలు నాడు తీర్మానించాయి. మే 7 నుంచి జరిగే ఆర్టీసీ సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలని జేఏసీ కోరింది. యూనియన్ల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను, భేషజాలను విడనాడి జేఏసీతో కలిసి రావాలని, కార్మిక ప్రయోజనాల పరిరక్షణతోపాటు ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాడాలని కోరారు.

# మెట్ పల్లి లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిఖీ



మెట్ పల్లి ఏప్రిల్ 29: మెట్ పల్లి పట్టణం లోని జ్యోతి క్లినిక్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు మరియు అర్హత కలిగిన వైద్యులు లేకుండా రోగులకు చికిత్స లు చేస్తున్నారు. ఈ క్లినిక్ ను వైద్య ఆరోగ్యశాఖ అధికారి మూసివేయించి, క్లినిక్ సంబంధితులను పోలీస్ వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ గుర్తింపు లేకుండా మరియు అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా చికిత్సలు అందిస్తున్న వాటిపై కట్టిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ , మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపట్టిందా

**లక్షల కోట్ల విలువచేసే ఆస్తులు కలిగిన వక్ఫ్ బోర్డు ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్ ఏప్రిల్ 29వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు.ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హోటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు. 2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు. 2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అధ్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు. వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని , దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హోటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి , బోనాల మోహన్ ,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్ , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు బండి స్వామి, తమ్మణవేని మహేష్, గొల్లపల్లి మల్లేశం గౌడ్,సుద్దాల సతీష్,పుట్ట ఓంకార్,లెనిన్, సిరిసిల్ల నర్సయ్య, ఇజ్జగిరి హరీష్, వరుకోలు రాజయ్య, మల్లెతుల అశోక్, వినవంక అంజయ్య, కొత్తూరు శ్రీనివాస్ , చిందం అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 10వ తరగతి పరీక్ష ఫలితాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్:29: తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నా రు. ఇప్పటికే పక్క రాష్ట్రం ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదలయ్యాయి తెలంగాణలో ఇంటర్ రిజల్ట్స్ వచ్చేశాయి. కానీ, పదో తరగతి ఫలితాలు వెల్లడి ఆలస్యం కావటంతో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, తాజాగా.. ఫలితాల విడుదల తేదీపై క్లారిటీ వచ్చేసింది. తెలంగాణలో ఈనెల 30వ తేదీన పదవ తరగతి పరీక్షల ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. అధికారులు ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేసే అవకాశం ఉంది. వాస్తవానికి వారం రోజుల క్రితమే టెన్త్ మూల్యాంకన ప్రక్రియ, మార్కుల కంప్యూటరీకరణ, పలు దఫాలుగా సమాధాన పత్రాలు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. అయితే, విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధీనంలోనే ఉంది. ఈ కారణంగా ఆయన చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయించాలని అధికారులు భావించారు. ఈ విషయంపై ఇటీవల రేవంత్ రెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు కలిసి ఫలితాల విడుదల విషయంపై చర్చించారు. ఈ క్రమంలో ఫలితాల విడుదల బాధ్యత డిప్యూటీ సీఎంకు అప్పగించినట్లు తెలిసింది. దీంతో ఈ మేరకు ఫలితాల విడుదలపై అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## మేడే రోజున కానుకగా కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి



### కాంట్రాక్టు కార్మికులు కూడా మనుషులే వారికి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి
### ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి
### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్

మణుగూరు ఏప్రిల్ 29 మణుగూరు,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని దీక్ష,మరియు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కే సి ఎస్ పి వద్ద కాంట్రాక్టు కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేఏసీ నాయకులు గద్దల శ్రీనివాస్, ఆర్. మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటి కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని డిమాండ్. ఈనెల 30 న కాంట్రాక్టు కార్మికులు ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పై సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది అని కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తున్నారని, గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు అని అన్నారు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని, మేడే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రా5కార్మికులు పాల్గొన్నారు.

## హంగర్గలో చోరీ.. బంగారం, వెండితోపాటు బైక్ ఎత్తుకెళ్లిన దుండగులు



పోతంగల్ ఏప్రిల్ 29: నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని హంగర్గలో ఓఇంట్లో చోరీ జరిగింది.కుటుంబ సభ్యులుతెలిపిన వివరా ల ప్రకారం గ్రామానికి చెందిన పుట్టి రాములు.. వేసవి కాలం కావడం తో రోజూ రాత్రిపూట మిద్దెపై నిద్రిస్తున్నారు. రోజూలానే సోమవారం రాత్రి కూడా రాములు కుటుంబ సభ్యులు ఇంటిపై పడుకున్నారు. అయితే మంగళవారం తెల్లవారి లేచి చూసేసరికి ఇంటి డోర్లు తెరిచి ఉండటంతో అవాక్కయ్యారు. లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండటాన్ని గమనించారు. అందులో సుమారు 5 తులాల బంగారం, 2 తులాల వెండితోపాటు ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనం కనిపించలేదు. వెంటనే కోటగిరి పోలీసులకు సమాచారం అందించా రు. ఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.

## ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్:29:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా మంగళవారం నాడు అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ అధికారు లతో కలసి ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించారు.

## ఏపీ బీజేపీకి కొత్త చీఫ్



విజయవాడ, ఏప్రిల్ 29,: ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

## గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు

విశాఖపట్టణం, ఏప్రిల్ 29,: విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకు మార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుం ది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్‌కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారందిభీమిలి నియోజకవ ర్గం పరిధిలోకి వస్తుందని.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొ న్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధా నం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించు కోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు.ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం.. విష్ణుకుమార్ రాజు జోక్యాన్ని సహించలేదు. ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

## నిజమైన దోషులు పాకిస్తాన్‌లో కాదు..
## భారత్‌లోనే ఉన్నారు



### రాకేష్ తికాయత్

ఫర్‌నగర్ : పెహల్గామ్ దాడిపై భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) రైతు నేత చౌదరి రాకేష్ తికాయత్ మంగళవారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పెహల్గామ్ దాడికి పాల్పడిన నిజమైన దోషులు పాకిస్తాన్‌లో లేరు. రక్తపాతం వల్ల లబ్ధిపొందుతున్నవారే నిజమైన దోషులు. వారు భారత్‌లోనే ఉన్నారని రాకేష్ తికాయత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు ఈ హింస వల్ల ఎవరు లాభపడుతున్నారు? హిందువులు-ముస్లింలు అని ఎవరు వేరు చేస్తున్నారు? ఈ ప్రశ్నకు సమాధానం ఈ వ్యక్తులలోనే ఉంది అని తికాయత్ వ్యాఖ్యానించారు. ఉదాహరణఖకు ఒక గ్రామంలో హత్య జరిగితే.. ఈ సంఘటన వల్ల ప్రయోజనం పొందే వ్యక్తిని పోలీసులు మొదట అరెస్టు చేస్తారు. అదేవిధంగా ఈ హింస వల్ల ప్రయోజనం పొందుతున్న వారు పాకిస్తాన్‌లో కాదు.. భారత్‌లోనే ఉన్నారు. మరి ఈ హింసవల్ల ఎవరికి లాభం జరుగుతుందో వారిపై ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? అని ఆయన ప్రశ్నించారు.కాగా, పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి వల్ల పర్యాటకులపై తీవ్ర ప్రభావం పడిందని ఈ ఘటనతో సందర్శకులు తగ్గారని తికాయత్ అన్నారు. ఈ దాడి తర్వాత కాశ్మీర్ ప్రజలతో తాను మాట్లాడానని.. ఆ సమయంలో వారంతా నాశనమైందని బాధపడేవారే కానీ.. ఈ దాడి జరగడానికి గల కారణంపైన.. దానికి సంబంధించిన అసలు ప్రశ్నపైన ఎవరు దృష్టి పెట్టడం లేదు అని ఆయన ఆవేదన చెందారు. మూడేళ్ల క్రితం జమ్మూకాశ్మీర్‌లో పండించే యాపిల్స్‌పై నిషేధం విధించారు. 22 రోజులపాటు జాతీయ రహదారులపై ట్రక్కుల్లో యాపిల్ పండ్లు నిలిచిపోయాయి. దీనివల్ల జరిగే నష్టాన్ని ప్రతిరోజూ లెక్కించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు కూడా దాడి తర్వాత శ్రీనగర్‌లో పండ్లను, పర్యాటక ప్రదేశాలను నిలిపివేస్తే.. అవి నాశనమవుతాయి. పర్యాటకరంగంపై తీవ్ర ప్రభావం పడుతుంది అని ఆయన అన్నారు. ఇలాంటి దాడుల వల్ల ఎవరికి ప్రయోజనం చేకూరుతుందో అందరికీ తెలుసు. కానీ ఎవరు నోరు విప్పడం లేదు అని తికాయత్ వ్యాఖ్యానించారు.

## గెలుపు బాటలో లిబరల్ పార్టీ..




### కెనడా ప్రధానిగా మార్క్ కార్నే !

టొరంటో: కెనడా పార్లమెంట్ ఎన్నికల్లో లిబరల్ పార్టీ విజయం దిశగా వెళ్తోంది. ప్రధానిగా మార్క్ కార్నే(%వీఖతీని ఝుతీఅవఎ%) ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని పొజిషన్‌ను ఆయన దాదాపు సుస్థిరం చేసుకున్నట్లు తాజా సమాచారం ప్రకారం తెలుస్తోంది. మార్చి నెలలో జస్టిస్ ట్రూడో తప్పుకున్న తర్వాత.. రెండు నెలల్లోనే ఓటర్ల మనసును కార్నే గెలుచుకోగలిగారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలకు మార్క్ కార్నే గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఎన్నికల ప్రచారం ఆయన ట్రంప్‌నే టార్గెట్ చేశారు. గతంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ చీఫ్‌గా చేశారు. రాజకీయంగా ఎటువంటి హోదాలో లేరు. కానీ ట్రంప్ వ్యతిరేక ప్రచారంతో ఆయన అడ్వాంటేజ్ సాధించారు. దీంతో ఓట్లను గెలుచుకోగలిగినట్లు అంచనా వేస్తున్నారు. కెనడా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని కార్నే పేర్కొన్నారు. ప్రస్తుతం చీకటి రోజులు ఉన్నాయని తెలుసు అని పేర్కొన్నారు. కార్బన్ ట్యాక్స్‌ను రద్దు చేశారు. పర్యావరణ సమతుల్యత గురించి ఎన్నికల ప్రచారంలో చేశారాయన. కార్నేకు పార్లమెంట్‌లో పూర్తి మద్దతు వస్తుందా లేదా అన్న విషయం ఇంకా స్పష్టంగా తెలియదు. ఆయనకు ఎవరు సపోర్టు ఇస్తారో కూడా ఇప్పుడే చెప్పలేం. పియరీ పొయిలివ్రే కు చెందిన కన్జర్వేటివ్ పార్టీ కీలక స్థానాల్లో గెలిచినా, ఆ పార్టీ పరాజయం అంచున ఉన్నది. హౌజ్ ఆఫ్ కామన్స్‌లో మొత్తం 343 స్థానాలు ఉన్నాయి. వాటిల్లో లిబరల్ పార్టీ 156 స్థానాల్లో విజయం దిశగా వెళ్తున్నది. అయితే చిన్న పార్టీల సాయంతో లిబర్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. సీటీవీ ప్రకారం.. కన్జర్వేటివ్ పార్టీ 145 స్థానాల్లో ముందున్నది.

## ఫర్నిచర్ దుకాణంలో అగ్ని ప్రమాదం

కుత్బుల్లాపూర్: పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లి లోనీ రాయల్ ఒక్ ఫర్నిచర్ షాపులో సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఫర్నిచర్ షోరూంలోని రెండవ అంతస్తులో దట్టమైన పొగలు రావడంతో చుట్టూ పక్కల వారు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. గ్రౌండ్,మొదటి అంతస్తులో షాపు నిర్వహణ వల్ల అందులో పని చేసేవారు,కస్టమర్స్ లేకపోవటం అందులోనూ గోడౌన్ అవ్వడంతో ప్రాణ నష్టం తప్పింది. పక్క షాపుల వారు గమనించి పోలిసులకు సమాచారం ఇవ్వడంతో... సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రెండవ అంతస్తు లో ఫైర్ సేఫ్టి ,ఎమర్జెన్స ఎక్సిట్ లేకపోవడంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు అగ్నిమాపక సిబ్బంది. షాట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని భావిస్తున్నారు పోలీసులు. ఐతే భవనం పై అంతస్తులకు అనుమతులు లేకపోవడం,అందులో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా షాపు నిర్వహణ వల్లనే ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యా సముపార్జనతో ఆత్మవిశ్వాసం

హైదరాబాద్: ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగిఉండాలని, దీనికి విద్యా సముపార్జన అత్యంత అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. తమకేంకావాలో పిల్లలే తెలుసు కోగలిగేలా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దాలని అన్నారు. హై విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'థ్రెడ్స్ ఆఫ్ హోప్' పేరిట విద్యా దాతృత్వం, సీఎస్ఆర్ సమ్మిట్ బంజారాహిల్స్ పార్క్ హయత్ హోటల్ లో జరిగింది. ఇందులో సినీతారలు సుస్మితా సేన్,దియా మిర్జా సహారాష్ట్ర ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డా. బి. భాస్కరావు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాజ్ మల్వాన్, రేఖా శ్రీనివాసన్, తారా మేనన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై విజన్ వ్యవస్థాపకులు లైలా కజానీ, అస్లామ్ హిరానీ, డా. ప్యార్ అలీ జివానీ, వీఎస్ గణేష్, పూనం యార్లగడ్డ తదితరులు మాట్లాడుతూ.. ఫౌండేషన్ ప్రస్థా నాన్ని, పేద విద్యార్థులకు అంది స్తున్న సాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా దియా మిర్జా, సుస్మితాసేన్ నడుమ 'ఫైర్ సైడ్ చాట్' పేరిట ముఖాముఖి సంభాషణ జరిగింది.వీరిరు వురూ తమ జీవితాల్లోని అనుభవాలను పంచుకున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.